

కంపాసాగర్ వద్ద నిర్మిస్తున్న కస్తూర్బా పాఠశాల భవనం

# వడివడిగా కస్తూర్బా భవన నిర్మాణం

- రూ.2.25 కోట్లతో కంపాసాగర్‌లో నిర్మాణం
- భవనం పూర్తయితే తీరనున్న విద్యార్థినుల ఇబ్బందులు

త్రిపురారం, అక్టోబర్ 22 : మండలంలోని కంపాసాగర్‌లో ఉన్న తెలంగాణ మోడల్ స్కూల్ ఆవరణలో నిర్మిస్తున్న కస్తూర్బా పాఠశాల భవనం పనులు వేగంగా సాగుతున్నాయి. రూ.2.25 కోట్లతో భవన నిర్మాణం చేపడుతున్నారు. జనవరి 27న స్థానిక ఎమ్మెల్యే నోముల భగత్ భవనానికి శంకుస్థాపన చేయగా.. ఇప్పటికి 90శాతం పనులు పూర్తయ్యాయి. వచ్చే జనవరి లేదా ఫిబ్రవరిలో పాఠశాలను ప్రారంభించేలా కసరత్తు చేస్తున్నట్లు ఎంఈఓ బాలాజీనాయక్ తెలిపారు.

## రూ.2.25 కోట్లతో నిర్మాణం

మండలంలోని పెద్దదేవులపల్లి గ్రామంలో కస్తూర్బా పాఠశాల ఏర్పాటు చేయగా.. అక్కడ నీటి సౌకర్యం సరిగా లేక పోవడంతో బాబుసాయి పేట ప్రభుత్వ పాఠశాలలో నిర్వహిస్తున్నారు. అయితే పాఠశాలకు సొంత భవనం కోసం కంపాసాగర్ శివారులో ఉన్న మోడల్ పాఠశాల ఆవరణలో స్థలాన్ని ఎమ్మెల్యే నోముల భగత్ కేటాయించారు. ఎమ్మెల్యే చొరవతో పెద్దదేవులపల్లిలోని డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్ ఫౌండేషన్ వారు రూ.2.25 కోట్లతో భవనాన్ని నిర్మిస్తున్నారు. పది నెలల్లోనే అన్ని వసతులతో కూడిన భవన నిర్మాణ పనులు తుది దశకు చేరాయి. మరో రెండు నెలల్లో పనులు పూర్తి చేసి ప్రారంభించనున్నట్లు అధికారులు తెలిపారు. దాంతో విద్యార్థినులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



పాఠశాలలో నిర్మిస్తున్న తరగతి గదులు

## యువత క్రీడల్లో రాణించాలి



క్రీడాపోటీలను ప్రారంభిస్తున్న సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు పోలె డేవిడ్

నిడమనూరు, అక్టోబర్ 22 : గ్రామీణ ప్రాంత యువత క్రీడల్లో రాణించి ఈ ప్రాంతానికి పేరు తేవాలని మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పోలె డేవిడ్ అన్నారు. యూత్ యువసేన ఆధ్వర్యంలో మండలంలోని వెనిగండ్లలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి సర్కిల్ క్రికెట్ టోర్నమెంట్‌ను ఆదివారం బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు తాటి సత్యపాల్‌తో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు కట్టెబోయిన రవి, వట్టె మహేశ్, ఉప సర్పంచ్ సంద్రరవి, శ్రీను, పాండురంగయ్య, చింతమల్ల పాండు, గోవర్ధన్, ముదిగొండ రాంబాబు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు కిట్లు పంపిణీ



క్రీడాకారులతో దాత రంగనాథస్వామి

హాలియా, అక్టోబర్ 22 : హాలియా మున్సిపాలిటీ పరిధిలోని ఇబ్రహీంపేటలో కబడ్డీ క్రీడాకారులకు ఆదివారం పారిశ్రామిక వేత్త రంగనాథస్వామి రూ. 50 వేల విలువైన క్రీడా కిట్లను అందించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు రంగనాథస్వామిని శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కలెక్టర్ జగన్ మోహన్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎడవల్లి నీలిమామహేందర్‌రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు నల్లబోతు వెంకటయ్య, ఎడవల్లి అనుపమా యుగేంధర్‌రెడ్డి, మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు చాపల సైదులు, కబడ్డీ కోచ్ అన్వర్, పేరూరు గోవింద్ పాల్గొన్నారు.

# ఆశీర్వదించండి మరింత అభివృద్ధి చేస్తా

- ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్
- బీఆర్‌ఎస్‌తోనే నాగార్జునసాగర్ నియోజకవర్గ అభివృద్ధి



బీఆర్‌ఎస్‌లో చేరిన వారితో ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్

హాలియా, అక్టోబర్ 22 : స్వరాష్ట్రంలో సీఎం కేసీఆర్ పాలనలోనే నాగార్జునసాగర్ నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని, రాబోయే రోజుల్లో నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు వచ్చే శాసనసభ ఎన్నికల్లో తనను ఆశీర్వదించి అధిక మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్ కోరారు. ఆదివారం మండలంలోని అన్నారం గ్రామంలో ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. తమ గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యేకు గ్రామస్తులు, బీఆర్‌ఎస్ శ్రేణులు ఘనంగా స్వాగతం పలికారు. మహిళలు కోలాటాలు, బతుకమ్మలతో ర్యాలీగా వెళ్లి స్వాగతించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రంలో సీఎం కేసీఆర్ అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. రైతుబంధు, రైతుబీమా, సాగుకు 24 గంటల ఉచిత విద్యుత్, ఆసరా పింఛన్లు, కల్యాణలక్ష్మి, షాదీముబారక్, కేసీఆర్‌కిట్, బీసీలకు ఆర్థిక సాయం, గృహలక్ష్మి వంటి పథకాలతో ప్రజలకు లబ్ధి చేకూరిందన్నారు. ఇందులో ఏ ఒక్క పథకం కూడా కాంగ్రెస్, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో అమలు చేయడం లేదన్నారు. ఎన్నికల తర్వాత రైతుబంధు సాయాన్ని రూ.16 వేలకు, ఆసరా పింఛన్లు రూ.5016 పెంచడంతో పాటు గ్యాస్ సిలిండర్‌ను రూ. 400కే అందించనున్నట్లు తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్న ఘనత ఒక్క బీఆర్‌ఎస్ పార్టీదే అన్నారు. ప్రస్తుతం పార్టీ మ్యానిఫెస్టోలో పేర్కొన్న ప్రతి హామీని సీఎం కేసీఆర్ అమలు చేస్తారని పేర్కొన్నారు. నాగార్జునసాగర్ నియోజకవర్గ ప్రజలు జానారెడ్డిని ఏడు సార్లు ఎమ్మెల్యేగా ఎన్నుకున్నా ప్రజలకు ఆయన చేసిందేమీ లేదని విమర్శించారు. కనీసం ఆపదలో ఉన్న ప్రజలను కూడా పట్టించుకోలేదని.. రేపు ఆయన కొడుకు గెలిచినా ఇదే పరిస్థితి ఉంటుందని.. ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని సూచించారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ నాయకులు ప్రజలను మభ్యపెడుతున్నారని, వారి మాయమాటలు వింటే కష్టాలను కొని తెచ్చుకున్నట్లే అవుతుందని పేర్కొన్నారు. రాబోయే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి సీఎం కేసీఆర్‌కు అండగా నిలువాలని పిలుపునిచ్చారు.

## పలువురు బీఆర్‌ఎస్‌లో చేరిక

పదేండ్లుగా సీఎం కేసీఆర్ చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై అన్నారం గ్రామానికి చెందిన కాంగ్రెస్, బీజేపీకి చెందిన 20 కుటుంబాలు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరాయి. వీరికి ఎమ్మెల్యే భగత్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపించేందుకు సైనికుల్లా పని చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, బీఆర్‌ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు కూరాకుల వెంకటేశ్వర్లు, వివిధ గ్రామాల సర్పంచులు వెంకట్‌రెడ్డి, గంగుల వెంకన్న, చెదురుమల్లి రాములు, రవీందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ గోనే శ్రీనివాస్‌రావు, ఉపసర్పంచ్ లచ్చయ్య, మార్కెట్ డైరెక్టర్ పోశం శ్రీనివాస్, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఎన్నమల్ల సత్యం, రాయనబోయిన రామలింగయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు ప్రతాప్‌రెడ్డి, నాయకులు గోదాల హనుమంతరెడ్డి, నిమ్మల భాస్కర్, బొమ్మపాల లింగయ్య, సత్తిరెడ్డి, నర్సిరెడ్డి, గోన సత్యనారాయణ, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

## విజయమే లక్ష్యంగా పని చేయాలి

గుర్రంపోడు : అసెంబ్లీ ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పని చేయాలని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. మండలంలో బూత్ కమిటీలను ఏర్పాటు చేయాలన్నారు. గ్రామాల్లో ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను, బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించి ఓటు అభ్యర్థించాలని సూచించారు. ప్రజలను మభ్య పెట్టేందుకు కాంగ్రెస్ నాయకులు ప్రయత్నిస్తున్నారని, వారి కుట్రలను ప్రజలకు వివరించాలన్నారు. తాను ఎమ్మెల్యే అయ్యాక గుర్రంపోడు మండలంలో రూ.70 లక్షల మేర అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీల ఫోరం జిల్లా అధ్యక్షుడు మంచికంటి వెంకటేశ్వర్లు, వైస్ ఎంపీపీ వజ్జ రామేశ్వరీధనుంజయ, పార్టీ మండలాధ్యక్షుడు గజ్జల చెన్నారెడ్డి, ప్రధాన కార్యదర్శి రామగిరి చంద్రశేఖర్‌రావు, ఉపాధ్యక్షుడు వెలుగు రవి, అధికార ప్రతినిధి సింగం ప్రవీణ్‌కుమార్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు దోటి చంద్రమౌళి, మాజీ ఎంపీపీ సామల బొజ్జయ్య, సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.

## ఎస్పీ కార్యాలయంలో ఆయుధ పూజ

నీలగిరి, అక్టోబర్ 22 : విజయదశమి ప్రతి ఒక్కరికీ విజయాలను చేకూర్చాలని జిల్లా ఎస్పీ కె.అపూర్వరావు అన్నారు. విజయదశమి పండుగను పురస్కరించుకొని ఆదివారం అర్మ్‌డ్ రిజర్వ్ కార్యాలయంలో ఎస్పీ ఆయుధ, వాహన పూజ నిర్వహించారు. దుర్గాదేవికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శక్తికి ప్రతీకగా నిలిచే దుర్గామాత సమక్షంలో ప్రతి ఆయుధానికి ఎంతో శక్తి కలిగి ఉంటుందని, అలాంటి విజయాలను చేకూర్చే విజయదశమి పండుగ అందరికీ సుఖసంతోషాలను కలిగించాలని ఆకాక్షించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ హనుమంతరావు, నల్లగొండ డీఎస్పీ శ్రీధర్‌రెడ్డి, ఏఆర్ డీఎస్పీ శ్రీనివాసులు, ఆర్‌ఐలు సంతోష్, హరిబాబు, ఎంటీఓ శ్రీనివాసులు, వెల్ఫేర్ ఆర్‌ఐ సంతోష్, ఆర్‌ఎస్‌ఐలు రాజీవ్, కళ్యాణ్‌రాజ్, రాహుల్, సాయిరాం పాల్గొన్నారు.

## బీఆర్‌ఎస్ నాయకుల ఇంటింటి ప్రచారం

ఆలేరు రూరల్, అక్టోబర్ 22 : ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ ఆదివారం పటేల్‌గూడెంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీఆర్‌ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు మధు, నాయకులు పాల్గొన్నారు.



దుప్పలపల్లి గోడౌన్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ ఆర్‌వీ కర్ణన్

# కౌంటింగ్ కేంద్రంలో ఏర్పాట్ల పరిశీలన

నల్లగొండ, అక్టోబర్ 22: సాధారణ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని నల్లగొండ పట్టణ శివారులో ఎస్‌డబ్ల్యూసీ గోదామ్‌లో ఏర్పాటు చేయబోయే కౌంటింగ్ కేంద్రాన్ని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆర్‌వీ కర్ణన్ ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా కౌంటింగ్ హాళ్లు, స్ట్రాంగ్ రూమ్స్‌ను పరిశీలించి మాట్లాడారు. కౌంటింగ్ నిర్వహణలో భాగంగా పోలింగ్ పూర్తయి జిల్లా కేంద్రానికి వచ్చే ఈవీఎంలను నియోజక వర్గాల వారీగా స్ట్రాంగ్ రూమ్‌లలో భద్ర పరచాలన్నారు. ఆయా గోదాములకు ఒకే దారి ఉండాలని, మిగిలిన దారులను మూసివేయాలన్నారు. అలాగే కౌంటింగ్ కోసం అన్ని ఏర్పాట్లు చేయాలని ఇం దుకు అవసరమైన విద్యుత్ కనెక్షన్లు సైతం పూర్తి చేయాలన్నారు. అనంతరం గత ఎన్నికలకు సంబంధించిన రికార్డులను గోదాములను పరిశీలించిన ఆయన వాటిని మరో చోటుకు తరలించాలని అన్నారు. ఎన్నికలు ముగిసిన తర్వాత సామాగ్రిని భద్రపర్చడానికి కూడా తగిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్, ఆర్డీఓ రవి, కలెక్టరేట్ ఏవో మోతీలాల్, అధికారులు పాల్గొన్నారు.